జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట
మంగళవారం, డిసెంబర్ 30, 2025 పేజీలు: 5

## గ్రామపంచాయతీ నిధులపై ప్రభుత్వ

# కీలక ఆదేశం

### సర్పంచ్,ఉప సర్పంచ్ డబుల్ సంతకం తప్పనిసరి




**కొల్లాపూర్ డిసెంబర్ 29 ప్రజాజ్యోతి** గ్రామపంచాయతీ నిధుల వినియోగంలో పారదర్శకత తీసుకురావాలనే లక్ష్యంతో ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది ఇకపై పంచాయతీ నిధులకు సంబంధించిన చెక్కులపై సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ ఇద్దరి సంతకాలు తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేసింది ఇద్దరి సంతకాలు లేకుండా చెక్కులను బ్యాంకులు చెల్లించరాదని ఆదేశాల్లో పేర్కొన్నారు.పంచాయతీ నిధుల దుర్వినియోగాన్ని అరికట్టడం పాలనలో జవాబుదారీతనాన్ని పెంచడం కోసమే ఈ నిర్ణయం తీసుకున్నట్టు ప్రభుత్వం తెలిపింది గ్రామస్థాయిలో నిధుల వినియోగంపై తరచుగా వస్తున్న ఆరోపణల నేపథ్యంలో ఈ మార్పులు తీసుకొచ్చినట్టు అధికారులు వివరించారు. ఈ నిబంధనను కచ్చితంగా అమలు అయ్యేలా అన్ని జిల్లాల కలెక్టర్లు జిల్లా పంచాయతీ అధికారులు సంబంధిత శాఖలు పర్యవేక్షణ చేపట్టాలని ప్రభుత్వం ఆదేశించింది నిబంధనల ఉల్లంఘనకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. ఈ నిర్ణయంతో గ్రామపంచాయతీల్లో ఆర్థిక వ్యవహారాలపై నియంత్రణ పెరిగి ప్రజల విశ్వాసం మరింత బలపడుతుందని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేసింది.

## నర్సింగ్ కళాశాల ప్రారంభోత్సవానికి

# ఏర్పాట్లు చేయాలి


### గద్వాల జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్



2 లో

## నల్లమల అడవి ప్రాంతంలో

# గుప్త నిధుల తవ్వకాలు?



- -ఫారెస్ట్ రేంజ్ పరిధిలో దట్టమైన నల్లమల అడవి ప్రాంతంలో గుప్త నిధుల తవ్వకాలు కలకలం
- -ఆదివారం అర్ధరాత్రి దాటిన తర్వాత నల్లమలలో గుప్త నిధుల కోసం తవ్వకాలు జరుగుతున్నట్లు సమాచారం

**కొల్లాపూర్ డిసెంబర్ 29 ప్రజాజ్యోతి** కొల్లాపూర్ ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని మొల చింతలపల్లి బీటు రోడ్డు పరిధిలో మెదరబండ సమీపంలోని దేవుని బొక్క వద్ద గుప్తనిధుల కోసం కొంతమంది దుండగులు తవ్వకాలు జరుపుతుండగా ఫారెస్ట్ అధికారులు అదుపులోకి తీసుకొని కొల్లాపూర్ లోని ఫారెస్ట్ డిపోకు తరలించారు. గుప్త నిధుల

-మిగతా 2లో..

## జిల్లా స్థాయి ఇన్‌స్పైర్ బాల

# వైజ్ఞానిక ప్రదర్శన ప్రారంభం

### ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్ కర్నూలు డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి)** నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి ఇన్‌స్పైర్ బాల వైజ్ఞానిక ప్రదర్శన సోమవారం అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రదర్శనను ప్రారంభించారు. డీఈవో రమేష్ కుమార్ తో కలిసి కలెక్టర్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా

-మిగతా 2లో..



# జిల్లా స్థాయి ఇన్‌స్పైర్ బాల వైజ్ఞానిక ప్రదర్శన ప్రారంభం

జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ వైజ్ఞానిక ప్రదర్శనలు నూతన ఆవిష్కరణలకు చక్కటి వేదికలని అన్నారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే కొత్త ఆలోచనలపై దృష్టి సారించి సాంకేతిక రంగంలో ఎదగాలని సూచించారు. రోజురోజుకు సాంకేతిక రంగంలో అనేక మార్పులు వస్తున్నాయని, వాటికి అనుగుణంగా ఆలోచనలకు పదును పెట్టాలని తెలిపారు.

సైన్స్ అంటేనే నిజమని, ప్రకృతిలో దాగి ఉన్న సత్యాలను సైన్స్ ద్వారా తెలుసుకోవచ్చని చెప్పారు. సైన్స్ ను అలవర్చుకుంటే జీవితంలో ముందుకు వెళ్లగలమని పేర్కొన్నారు. నేటి రోజుల్లో దేశ విదేశాలకు విమానాల ద్వారా అతి తక్కువ సమయంలో ప్రయాణించగలుగుతున్నామంటే సాంకేతికత ఎంతగా అభివృద్ధి చెందిందో అర్థమవుతుందన్నారు. విద్యార్థులు సైన్స్ పై ఆసక్తి పెంచుకొని ప్రతి అంశాన్ని పరిశోధనాత్మక దృష్టితో అర్థం చేసుకోవాలని సూచించారు. నేటి సమాజంలోని సమస్యలకు పరిష్కార మార్గం సైన్స్ ద్వారానే సాధ్యమవుతుందని, అది సృజనాత్మక ఆలోచనలతోనే సాధ్యమవుతుందని కలెక్టర్ తెలిపారు. కొత్త ఆవిష్కరణల ద్వారా ప్రతి రంగంలో అభివృద్ధి అంచెలంచెలుగా జరుగుతుందన్నారు. ప్రపంచం ఆధునిక సాంకేతికత వైపు వేగంగా సాగుతోందని, విద్యార్థులు సైన్స్‌లోని ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని సూచించారు. మూడు రోజుల పాటు జరిగే ఈ వైజ్ఞానిక ప్రదర్శనకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా చూడాలని అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు.

అనంతరం విద్యార్థులు తయారు చేసిన ఎగ్జిబిట్స్‌ను పరిశీలించి వాటికి సంబంధించి ప్రశ్నలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు 360 ప్రదర్శనలతో పాటు 93 ఇన్స్పైర్ ప్రదర్శనలు సైన్స్ ఫెయిర్ లో ప్రదర్శించిన ఉన్నట్లు తెలిపారు. అనంతరం డీఈవో రమేష్ కుమార్, జిల్లా సైన్స్ అధికారి రాజశేఖర్ రావు మాట్లాడుతూ... సైన్స్ పై పాఠశాలల్లో విద్యార్థులకు నిర్వహిస్తున్న కార్యక్రమాలను వివరించారు. నాగర్ కర్నూల్ జిల్లా విద్యార్థులు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో జరిగిన వైజ్ఞానిక ప్రదర్శనల్లో పాల్గొని ప్రతిభ కనబర్చినట్లు తెలిపారు. బల్మూర్ పాఠశాల చెందిన విద్యార్థి గగన్ చంద యువ శాస్త్రవేత్త అవార్డును అందుకున్నట్లు, విద్యార్థులకు ఆలోచనలు అనుగుణంగా సైన్స్ ఉపాధ్యాయులు బోధనా పద్ధతులను నిర్వహించాలని, ప్రతి శాస్త్రవేత్త రూపొందించిన అంశాల పట్ల విద్యార్థులు పూర్తిస్థాయిలో తెలుసుకోవాలని, విద్యార్థులు తెలుసుకునేలా ఉపాధ్యాయుల కృషి చేయాలని డిఇఓ ఈ సందర్భంగా సూచించారు.

ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారులు మాట్లాడుతూ, జిల్లాలో విద్యా అభివృద్ధి కోసం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ చేస్తున్న కృషిని వివరించారు. విద్యారంగానికి ఆయన అందిస్తున్న నిరంతర సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు.

మాస్టర్ మైండ్ కార్యక్రమం ద్వారా కలెక్టర్ కాగితంపై రాసిన యూటర్న్ అనే పదాన్ని చూడకుండా చెప్పిన విద్యార్థులు.

కేజీబీవీ తాడూర్, కేజీబీవీ పెద్దకొత్తపల్లి, కేకే రెడ్డి పాఠశాల విద్యార్థులచే నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.

ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి రాజశేఖర్ రావు, నోడల్ అధికారి కురుమయ్య, ఏసీ రాజశేఖర్ రావు, జిల్లా సెక్టోరియల్ అధికారులు కిరణ్ కుమార్, వెంకటేశ్వర్లు, వెంకటయ్య , నూరుద్దీన్, షర్ఫుద్దీన్, శోభారాణి, నర్సింహులు, శ్రీనివాస్ రెడ్డి, మండల విద్యాధికారులు, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ప్రైవేటు పాఠశాలల యజమాన్యాలు, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కమిటీ సభ్యులు, విద్యార్థులు గైడ్ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

### నర్సింగ్ కళాశాల ప్రారంభోత్సవానికి

# ఏర్పాట్లు చేయాలి



**గద్వాల డిసెంబర్ 29(ప్రజా జ్యోతి ప్రతినిధి):**
గద్వాలలో నిర్మించిన ప్రభుత్వ నర్సింగ్ కళాశాల భవనాల ప్రారంభోత్సవం కు మిగిలి ఉన్న పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ అన్నారు. సోమవారం గద్వాలలోని దౌదర్పల్లి సమీపంలో నిర్మించిన నర్సింగ్ కళాశాల భవనాలను కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. నర్సింగ్ కళాశాల అకాడమిక్ బ్లాక్ బిల్డింగ్ వెనకాలే వసతి గ్ర ృహ భవనాలు నిర్మించడంతో విద్యార్థినిలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. కళాశాల ముందు సిసి రహదారి నిర్మాణం, నీటి వసతి, విద్యుత్ సౌకర్యం తదితర మిగిలి ఉన్న పనులను వేగవంతం చేయాలన్నారు. జనవరిలో ప్రారంభోత్సవానికి త్వరలోనే తేదీ నిర ?యించబడుతుందని, కాబట్టి పెండింగ్ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రారంభోత్సవ శిలాఫలకాల ఏర్పాటు, ప్రోటోకాల్ ప్రకారం అతిథులకు ఆహ్వానాలు, తదితర అంశాలపై సంబంధిత అధికారులతో మాట్లాడారు. అంతకుముందు కేంద్ర ప్రభుత్వం 2026-27 విద్య సంవత్సరంలో జిల్లాలో ఏర్పాటు చేయనున్న కేంద్రీయ విద్యాలయ భవన నిర్మాణానికి సమీపంలోని రెండు పడక గదుల ఇళ్ల వద్ద కలెక్టర్ స్థల పరిశీలన చేశారు. నిబంధనల ప్రకారం 5 ఎకరాల్లో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేయనుండడంతో రెవెన్యూ అధికారులు కలెక్టర్ కు వివరాలు తెలియజేశారు. కేంద్రీయ విద్యాలయం భవన నిర్మాణం పూర్తయ్యే వరకు తరగతులను పాత ఎస్పీ భవనంలో లేదా గద్వాల కేజీబీవీలో నిర్వహించేందుకు పరిశీలన చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ కలెక్టర్ లక్ష్మీనారాయణ, గద్వాల తహసిల్దార్ మల్లికార్జున్, ఆర్ఐ రామక ృష ?, తదితరులు పాల్గొన్నారు.

### నల్లమల అడవి ప్రాంతంలో

# గుప్త నిధుల తవ్వకాలు?

తవ్వకాల కోసం వాడిన సామాగ్రితో పాటు ద్విచక్ర వాహనాలను సైతం ఫారెస్ట్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. గత కొద్ది వారాల నుంచి యథేచ్ఛగా దేవుని బొక్క వద్ద గుహలో గుప్త నిధుల కోసం తవ్వకాలు జరుగుతున్నా ఫారెస్ట్ అధికారులు గుర్తించలేకపోవడంపై పలువురు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు. దేవుని బొక్క వద్ద ఉన్న పురాతనమైన రాత్రి విగ్రహాలను ధ్వంసం చేసినట్లు సమీప గ్రామ ప్రజలు పేర్కొంటున్నారు. గుప్తనిధులతో పట్టుబడిన దుండగులను అచ్చంపేట ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసుకు ఫారెస్ట్ అధికారులు తరలించారు.

### జీవాలకు నట్టల నివారణ మందు వేయించాలి

### -సర్పంచ్ మేకల పద్మావతి



**చిన్నంబావి, డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి)**
చిన్నంబావి మండల పరిధిలోని అయ్యవారిపల్లి గ్రామంలో మేకలు, గొర్రెలకు, ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మేకల పద్మావతి, శేఖర్, ఉప సర్పంచ్ లింగరాజు, వార్డు సభ్యులు, గొర్రెల కాపరులు, పశుసంవర్ధక శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మేకల పద్మావతి, శేఖర్ మాట్లాడుతూ గ్రామంలోని గొర్రెల కాపరులు, రైతులు తమకు చెందిన జీవాలకు తప్పనిసరిగా నట్టల నివారణ మందులు వేయించాలని సూచించారు. నట్టల వల్ల పశువుల్లో రక్తహీనత, బలహీనత ఏర్పడి ఉత్పత్తి సామర్థ్యం తగ్గుతుందని తెలిపారు. పశుసంవర్ధక శాఖ ఎల్ఎస్ఏ టి.గంగరాజు మాట్లాడుతూ నట్టల నివారణ మందులు వేయడం ద్వారా గొర్రెలు, మేకలలో జీర్ణక్రియ మెరుగుపడి బరువు పెరుగుదల, పాల ఉత్పత్తి పెరుగుతాయని తెలిపారు. అలాగే వ్యాధుల నిరోధక శక్తి పెరిగి జీవాల ఆరోగ్యం మెరుగవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది రాజు ఓఎస్, మద్దిలేటి (గోపాల మిత్ర), గ్రామ యాదవ సంఘం అధ్యక్షుడు మేకల రాముడు, గొర్రెల కాపరులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

### పెద్దదగడ జెడ్పిహెచ్ఎస్‌లో మౌలిక వసతులకు శంకుస్థాపన

**చిన్నంబావి, డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి)**
చిన్నంబావి మండల పరిధిలోని పెద్ద దగడ జెడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు డైజియో సంస్థ ఆధ్వర్యంలో టార్చ్ ఫౌండేషన్ ద్వారా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో కిచెన్ షెడ్, డైనింగ్ హాల్, మినరల్ వాటర్ ప్లాంట్, పాత భవనాల పెయింటింగ్, టాయిలెట్ల రినోవేషన్, ప్లే గ్రౌండ్ లెవెలింగ్ వంటి మౌలిక సదుపాయాల కల్పనకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో డైజియో సంస్థ మేనేజర్ రాజత్ సింగ్ (ఢిల్లీ), ఫీల్డ్ ఆఫీసర్ చిరంజీవి పాల్గొనగా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శి రాజబాబు, చిన్నంబావి మండలం ఎంఈఓ పి.ఆర్. రాజేందర్ రావు, రత్నగిరి ఫౌండేషన్ చైర్మన్ జగన్ మోహన్ రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అలాగే ఉపాధ్యాయులు శివకుమార్, కృష్ణారెడ్డి, పద్మావతమ్మ, శ్రీధర్ రెడ్డి, శ్రీనివాసులు, శివ శంకర్, ఉమావతి, గ్రామ సర్పంచ్ ఉడతలు భాస్కర్, ఉప సర్పంచ్ రమేష్, వార్డు సభ్యులు, విద్యార్థులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# జేఈఈ మెయిన్‌కు ముందస్తు సాధన

**-జేపీఎన్ కాలేజ్ నిర్వహించిన మాక్ పరీక్షకు మంచి స్పందన**
**- రిషి జూనియర్ కాలేజీకి చెందిన 320 మంది విద్యార్థులు పాల్గొనడం విశేషం - 2,500 మందికి ఉచిత మాక్ టెస్టులు నిర్వహిస్తున్న జేపీఎన్సీఈ**

**మహబూబ్‌నగర్ డిసెంబర్ 29 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
జేఈఈ మెయిన్ పరీక్ష విధానంపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ, పరీక్షా వాతావరణాన్ని అనుభవపరిచేందుకు జయప్రకాశ్ నారాయణ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ (యూజీసీ స్వయం ప్రతిపత్తి), మహబూబ్‌నగర్ ఆధ్వర్యంలో జేఈఈ మెయిన్ మాక్ ఎంట్రన్స్ పరీక్ష నిర్వహించారు. రిషి జూనియర్ కాలేజీకి చెందిన 320 మంది విద్యార్థులు ఈ మాక్ పరీక్షలో పాల్గొన్నారు. జనవరి 2026లో జరగనున్న జేఈఈ మెయిన్ పరీక్షకు ముందస్తు సన్నాహంగా ఈ మాక్ పరీక్ష విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచి, ప్రశ్నాపత్ర నిర్మాణం, సమయ నిర్వహణపై స్పష్టత కల్పించినట్లు కాలేజ్ ప్రతినిధులు తెలిపారు. అకాడమిక్ అవుట్‌రీచ్ కార్యక్రమంలో భాగంగా ఈ విద్యా సంవత్సరంలో మహబూబ్‌నగర్ పట్టణంలోని వివిధ జూనియర్ కాలేజీలకు చెందిన సుమారు 2,500 మంది ఎంపిసి విద్యార్థులకు ఉచిత మాక్ జేఈఈ మరియు ఈఏపీసెట్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు జేపీఎన్సీఈ (అటానమస్) చైర్మన్ కే.ఎస్. రవికుమార్ తెలిపారు. విద్యార్థుల భవిష్యత్ ప్రణాళికలో పోటీ పరీక్షల ప్రాధాన్యత దృష్ట్యా మాక్ పరీక్షలు ఉపయోగకరంగా నిలుస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.



# ఉపాధి హామీ చట్టాన్ని యథాతథంగా అమలు చేయాలి

- వీబీ-జీ రామ్‌జీ బిల్లుకు వ్యతిరేకంగా మహబూబ్‌నగర్‌లో నిరసనలు
- గ్రామీణ పేదల పని హక్కును కాపాడాలని డిమాండ్
-తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం

**మహబూబ్‌నగర్ డిసెంబర్ 29 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

గ్రామీణ ఉపాధి హామీ చట్టం ా 2005ను యథావిధిగా అమలు చేయాలని, పార్లమెంటులో ప్రవేశపెట్టిన విబీ జి రామ్‌జీ బిల్లును తక్షణం ఉపసంహరించుకోవాలని తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం మహబూబ్‌నగర్‌లో నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశం అనంతరం ధర్నా కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు తీవ్రంగా ఆందోళన వ్యక్తం చేశారు.సంఘ నాయకులు మాట్లాడుతూ, కొత్త బిల్లుతో గ్రామీణ కార్మికుల పని హక్కులు దెబ్బతింటాయని, ఉపాధి కోసం దరఖాస్తు (డిమాండ్ లెటర్) ఇవ్వాలనే హక్కును కూడా హరించే పరిస్థితి నెలకొంటుందని విమర్శించారు. "కరువు పని కరువైపోయింది%ో% న్యాయబద్ధమైన పనిహక్కుకు రామ్ రామ్ చెప్పే బిల్లిది" అని అభిప్రాయపడ్డారు.దేశవ్యాప్తంగా ఎన్ ఎ ఎ డబ్లు యు ఆధ్వర్యంలో జరుగుతున్న నిరసనలలో భాగంగా, డిసెంబర్ 17 నుండి రంగారెడ్డి,




మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, జోగులాంబ గద్వాల, నారాయణపేట జిల్లాల్లో ధర్నాలు, వినతిపత్రాల సమర్పణ కార్యక్ర మాలను నిర్వహిస్తున్నట్లు సమావేశంలో తెలియజేశారు. సోమ వారం స్థానిక కార్యాలయంలో జరిగిన రౌండ్‌టేబుల్ అనంతరం, జిల్లాలో వివిధ సంఘాల ప్రతినిధులతో కలిసి ధర్నా చేపట్టారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ జిల్లెల్ల ప్రభుదాస్, డి. వెంకటేశ్వరమ్మ, కే. చంద్రశేఖర్ ప్రసాద్, బి. నాగన్న, సాయిలు, వెంకన్న తదితర నాయకులు గ్రామీణ కూలీల హక్కులను రక్షించాల్సిన అవసరాన్ని వివరించారు. పలు జిల్లాల నుండి కూలీలు, సంఘ ప్రతినిధులు ఈ నిరసనలో పాల్గొన్నారు.ఉపాధి హామీ చట్టాన్ని యథాతథంగా అమలు చేయాలి

## ఇందిరమ్మ చీరల పంపిణీ



**మద్దూర్ మండల ప్రతినిది ప్రజాజ్యోతి డిసెంబర్29**

:నారాయణపేట జిల్లా ఉమ్మడి మద్దూర్ మండలంలోని నిడ్జింత గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం శుక్రవారం జరిగింది.ఈ కార్యక్రమంలో అర్హులైన మహిళలకు చీరలను పంపిణీ చేశారు.ఈ సందరరేగా సర్పంచ్ రజిత శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల సంక్షేమానికి అమలు చేస్తున్న పథకాలు గ్రామ స్థాయిలో అమలవుతున్నాయని తెలిపారు.మహిళలకు ఆర్థిక భద్రతతో పాటు గౌరవం కల్పించడమే ఇందిరమ్మ చీరల పథకం లక్ష్యమని అన్నారు.ఈ కార్యక్రమంలోసర్పంచ్ రజిత శ్రీనివాస్ రెడ్డి,ఉప సర్పంచ్ సుజాతా అంజీలయ్య,తిరుపతి రెడ్డి, కృష? రెడ్డి, విజయ్ కుమార్,బాలరాజు నాగేష్,పంచాయతీ కార్యదర్శి వెంకటేష్,సుధాకర్,ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళలు పాల్గొన్నారు.

## కొడంగల్ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డిని కలిసిన ఖాజీపూర్ సర్పంచ్ యం.సాయప్ప



**మద్దూర్ మండల ప్రతినిది ప్రజాజ్యోతి డిసెంబర్29:**

నారాయణపేట జిల్లా మద్దూర్ మండలంలో కొడంగల్ నియోజకవర్గ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డిని ఖాజీపూర్ గ్రామ సర్పంచ్ యం.సాయప్ప సోమవారం రోజు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందరరేగా ఖాజీపూర్ గ్రామ అభివృద్ధికి సంబంధించి పలు కీలక అంశాలపై సర్పంచ్ ఆయనతో చర్చించారు.గ్రామంలో మౌలిక వసతులు, తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, పారిశుధ్యం వంటి అభివృద్ధి పనులపై సర్పంచ్ వివరించారు.గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి తగిన సహకారం అందించాలని కోరారు.సర్పంచ్ ప్రతిపాదనలకు ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ,గ్రామ



అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ప్రభుత్వం ద్వారా లభించే పథకాలను పూర్తిస్థాయిలో వినియోగించి గ్రామాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మద్దూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సిములు, కొత్తపల్లి మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి,కోస్గి మార్కెట్ కమిటీ చైర్మన్ ముద్ధి బీములు,జంగంబాబు,శ్రీనివాస్,రాజు,అనీల్ నాయక్,గోవిందు,హన్మంత్,వివిధ గ్రామ సర్పంచులు,అధికారులు,వార్డ్ మెంబర్లు పాల్గొన్నారు.

## గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎండి అలీలుద్దీన్ ను అభినందించిన మాజీ ఎమ్మెల్యే



**వెల్దండ( ప్రజా జ్యోతి) డిసెంబర్ 29:**

వెల్దండ మండలం చెర్కూర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షునిగా ఇటీవల ఎన్నికైన ఎండి అలీలుద్దీన్ ను మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి విజితా రెడ్డి కల్వకుర్తి లోని మాజీ ఎమ్మెల్యే నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి, అలీలుద్దీన్ కు శాలువా కప్పి అభినందించారు. పార్టీ అభివృద్ధికి, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలలోకి తీసుకెళ్లాలని అన్నారు. అలాగే జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల కోసం ముమ్మరంగా ప్రచారం నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చెర్కూర్ గ్రామ సర్పంచ్ శ్రీనివాసు, మాజీ ఎంపిటిసి భీమయ్య గౌడ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మైసయ్య, ఉప సర్పంచ్ కొండల్, మాజీ ఉపసర్పంచ్ నరసింహ, వార్డ్ మెంబర్ లాలయ్య, రమేష్, కుమార స్వామి, బిఆర్ఎస్ పార్టీ నాయకుడు బాబా తదితరులు పాల్గొన్నారు.

## కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్‌లో కృష్ణవేణి హై స్కూల్ విద్యార్థుల విజయం

**మద్దూర్ మండల ప్రతినిది ప్రజాజ్యోతి డిసెంబర్29:**

నారాయణపేట జిల్లా మినీ స్టేడియం గ్రౌండ్‌లో డ్రాగన్ షోటోకన్ కరాటే డు స్పోర్ట్స్ ఆధ్వర్యంలో సోమవారం రోజు నిర్వహించిన కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్‌లో మద్దూర్ మున్సిపాలిటీ పరిధిలోని కృష్ణవేణి హై స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచి విజయాన్ని సాధించారు.ఈ సందరరేగా పి.చరిత రెడ్డి డబుల్ ప్రమోషన్ పొందినట్లు కరాటే మాస్టర్ తాయప్ప తెలిపారు.విద్యార్థులు కరాటేలో చూపిన నైపుణ్యం, క్రమశిక్షణ ప్రశంస నీయమని ఆయన పేర్కొన్నారు.విజయం సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ సి.శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాస్,స్వరూప,సంజీవ్, హను మంతు,రజిత,పీఈటీ హన్మంత్ తదితరులు అభినం దించారు.భవిష్యత్తులో ఇంకా ఉన్నత స్థాయికి చేరుకోవాలని విద్యార్థులకు వారు ఆకాంక్షించారు.



## ప్రజా సమస్యలను పరిష్కరించాలి

**మహబూబ్‌నగర్ డిసెంబర్ 29 ( ప్రజా జ్యోతి బ్యూరో)**

జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందరరేగా ఆర్‌డిఓ నవీన్, జెడ్పీ సిఇఓ వెంకటరెడ్డి ప్రజల నుంచి వచ్చిన పలు ఫిర్యాదులను స్వయంగా స్వీకరించి, వాటి వివరాలను శ్రద్ధగా పరిశీలించారు. ప్రజావాణిలో నమోదైన ఫిర్యాదులను సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ, సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆర్‌డిఓ, జెడ్పీ సిఇఓ సూచించారు. ప్రజలకు న్యాయం చేయడం ప్రభుత్వ యంత్రాంగం బాధ్యతగా పేర్కొంటూ, ప్రతి ఫిర్యాదుపై సమయానుకూలంగా ఫాలోఅప్ చేయాలని సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ నర్సింహులు, గృహ నిర్మాణ శాఖ ఇన్‌చార్జ్ పిడీ వేణుగోపాల్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న ఫుడ్ కమిషన్ చైర్మన్

**కల్వకుర్తి, డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి):**

కల్వకుర్తి మండలంలోనీ వేపూరు గ్రామానికి చెందినమాజీ ఎంపీపీ కొండూరు గోవర్ధన్ తల్లి స్వర్గీయ కొండూరు రాములమ్మ పెద్దకర్మ కార్యక్రమం సోమవారం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, హాజరై, స్వర్గీయ రాములమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందరరేగా వారు మాట్లాడుతూ, రాములమ్మ ఆత్మకు శాంతి చేకూర్చాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మాజీ మున్సిపాల్టీ చైర్మన్ యడ్మ సత్యం, బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.



# తొమ్మిది రోజులుగా ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య సేవలు

**-144 మందికి కంటి శుక్లాల ఆపరేషన్లు పూర్తి**
**-నేటితో ముగిసిన కంటి శుక్లాల ఆపరేషన్ల ప్రక్రియ**
**-కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఐక్యత పౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**




**కల్వకుర్తి డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి):**
మాడ్గుల పట్టణ కేంద్రంలోనీ శ్రీ వాసవి ఫంక్షన్ హాల్ నందు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో శంకర నేత్రాలయ చెన్నై వారి సహకారంతో ఏర్పాటు చేసిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఉచిత కంటి వైద్య శిబిరం ముగియడం జరిగింది. కంటి శుక్లాల ఆపరేషన్ల ప్రక్రియ.విజయ వంతంగా మాడ్గుల మండల ప్రజలకు తొమ్మిది రోజులుగా ఉచిత కంటి సేవలు అందించిన సందరరేగాఐక్యత ఫౌండేషన్ మాడ్గుల ఇంచార్జ్ జైపాల్ రెడ్డి మాట్లాడుతూ ముందుగా గత తొమ్మిది రోజులుగా సేవలు అందిస్తున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి




కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు .ఐక్యత ఫౌండేషన్ ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిభిరంలో ఐదు రోజులుగా నడుస్తున్న కంటి శుక్లాల ఆపరేషన్ల ప్రక్రియ ముగిసిందని తెలిపారు.ఈ శిబిరానికి మొత్తంగా.
5,200 మంది వరకు హాజరవ్వగా,
3,300 మందికి పైగా ఉచిత కంటి పరీక్షలు నిర్వహణ,2,504 మందికి పైగా ఉచిత కంటి అద్దాల పంపిణీ, 178 మంది పేషెంట్లు కంటి శుక్లాల ఆపరేషన్లకు ఎంపిక. అయ్యారని, వీరిలో 144 మందికి విజయవంతంగా కంటి శుక్లాల ఆపరేషన్లు పూర్తి అయ్యాయని తెలిపారు.మాడ్గుల మండల మరియు పరిసర ప్రాంత ప్రజలకు ఇంత పెద్ద ఎత్తున ఐక్యత ఫౌండేషన్ సేవలు అందించడం సంతోషకరంగా ఉందని,ఇంకా ముందు ముందు మరిన్ని గొప్ప కార్యక్రమాలతో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ మాడ్గుల ఇంచార్జ్ సూదిని జైపాల్ రెడ్డి తో పాటు సభ్యులు రఘు, శ్రీపతి, శేఖర్, నాగిళ్ళ శివ,ఎరుకలి శివ,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ కమిటీ పదవులకు భారీగా దరఖాస్తులు



**మహబూబ్‌నగర్ డిసెంబర్ 29 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
జిల్లా కాంగ్రెస్ కమిటీ పదవుల భర్తీకి దరఖాస్తుల వెల్లువ నమోదైంది. మంగళవారం చివరి తేదీ కావడంతో వివిధ పదవులకు పోటీగా పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు దరఖాస్తులు సమర్పించారు. పార్టీ కార్యాలయంలో డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ పలువురి నుంచి దరఖాస్తులను స్వీకరించారు. సంస్థాగత పునర్వ్యవస్థీకరణలో భాగంగా జిల్లాలోని ప్రతి బ్లాక్‌కు ఒక జిల్లా ఉపాధ్యక్ష పదవి, ప్రతి బ్లాక్‌కు ఇద్దరు ప్రధాన కార్యదర్శులు, ప్రతి మండలానికి ఒక కార్యదర్శి, జిల్లా కోశాధికారి పదవి, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఒక అధికార ప్రతినిధి నియామకం చేపట్టనున్నట్లు తెలిసింది. అదే విధంగా మున్సిపల్ కార్పొరేషన్ / మున్సిపాలిటీ పరిధిలో ప్రతి 10 డివిజన్లకు ఒక ప్రధాన కార్యదర్శి, ఐదు డివిజన్లకు ఒక కార్యదర్శి పదవులను భర్తీ చేయనున్నారు. జిల్లా కార్యవర్గంలో గరిష్టంగా 15 మందిని కార్యవర్గ సభ్యులుగా నియమించేందుకు రూపకల్పన చేసినట్లు పార్టీ వర్గాలు సూచించాయి. ఈ నెల 31లోపు లేదా జనవరి మొదటి వారంలో జిల్లా కమిటీ కార్యవర్గాన్ని అధికారికంగా ప్రకటించే అవకాశం ఉన్నట్లు సమాచారం.

# యూరియా సరఫరాలో ఎటువంటి కొరత లేదు

**- రైతులు ఆందోళన చెందవద్దు**
**- జిల్లాలో సమృద్ధిగా నిల్వలు - యాప్ ద్వారా ఆన్‌లైన్ బుకింగ్ సులభతరం : వ్యవసాయ అధికారి బి. వెంకటేష్**

**మహబూబ్‌నగర్ డిసెంబర్ 29 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
జిల్లాలో యూరియా ఎరువుల సరఫరాలో ఎటువంటి కొరతలేదని జిల్లా వ్యవసాయ అధికారి బి వెంకటేష్ స్పష్టం చేశారు. రైతులకు అవసరమైన యూరియా బస్తాలు సరిపడా నిల్వలుగా అందుబాటులో ఉన్నాయని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లాలో పైలట్ ప్రాజెక్టు గా యూరియా యాప్ ద్వారా ఆన్‌లైన్ బుకింగ్ వ్యవస్థను అమలు చేస్తున్నట్లు చెప్పారు. ప్రతి రైతు ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకుని అవసరమైన యూరియా బస్తాలను కొనుగోలు చేయగలరని, ప్రతి షాప్‌లో కూడా యూరియా అందుబాటులోనే ఉందని తెలిపారు. ఇప్పటి వరకు జిల్లాలో 11,029 మంది రైతులు ఆప్ ద్వారా 32,669 యూరియా బస్తాలు బుక్ చేసుకోగా, అందులో 24,918 బస్తాలు రైతులు స్వీకరించినట్లు వివరించారు.



మిగిలిన బస్తాలను కూడా నిర్దేశిత సమయానికి పంపిణీ చేస్తామని తెలిపారు. యూరియా పంపిణీపై సంబంధిత అధికారులు, వ్యవసాయ శాఖ సిబ్బంది నిరంతర పర్యవేక్షణ నిర్వహిస్తున్నారని చెప్పారు. క ృత్రిమ కొరత స ృష్టించడం, అధిక ధరలకు విక్రయించడం వంటి అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యూరియా సరఫరాలో ఎక్కడైనా సమస్యలు ఎదురైతే సమీప వ్యవసాయ అధికారులను సంప్రదించాలని రైతులకు సూచించారు. అవసరానికి మించి నిల్వలు చేసుకోకుండా, శాస్త్రీయ పద్ధతిలో వినియోగించాలని రైతులను కోరారు.

# నూతనంగా ఎన్నికైన సర్పంచ్ కు గెలుపొందిన కొమ్మ గంగాధర్‌కు సన్మానం

**చిన్నంబావి, డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి)**
చిన్నంబావి మండల పరిధిలోని దగడపల్లి గ్రామ నూతన సర్పంచ్‌గా ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఇండిపెండెంట్ అభ్యర్థిగా గెలుపొందిన కొమ్మ గంగాధర్, ఆయన సతీమణి కొమ్మ సునీత దంపతులకు హైదరాబాద్ బోరబండలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఉద్యోగ రీత్యా హైదరాబాద్‌లో నివసిస్తున్న దగడపల్లి కుటుంబాల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో గ్రామవాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ దంపతులు భారీ కేక్‌ను కట్ చేశారు. పలువురు నాయకులు, గ్రామ పెద్దలు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి అభినందనలు తెలిపారు.సన్మాన కార్యక్రమంలో భాగంగా డా. బీ.ఆర్. అంబేద్కర్, రామాభాయి అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే దంపతుల చిత్రపటాలను సర్పంచ్ దంపతులకు బహూకరించారు.
ఈ సందర్భంగా గ్రామవాసులు మాట్లాడుతూ,సర్పంచ్‌గా కొమ్మ గంగాధర్ గెలుపు వెనుక ఆయన చేసిన సేవలు, గ్రామాభివృద్ధిపై ఉన్న నిబద్ధతను ప్రశంసించారు.భవిష్యత్తులో కూడా దగడపల్లి అభివృద్ధికి మరింత కృషి చేయాలని కోరారు.అనంతరం సర్పంచ్ కొమ్మ గంగాధర్ మాట్లాడుతూ, తనను నమ్మి గెలిపించిన దగడపల్లి ప్రజలకు, ఓటర్లకు, తన వెంట నడిచిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు





# ప్రొఫెసర్ శివప్రసాద్ విద్యార్థులకు మోటివేషన్ అవగాహన



**కొల్లాపూర్ డిసెంబర్ 29 ప్రజా జ్యోతి**
ప్రభుత్వ ఉన్నత పాఠశాల అయినా ఆర్ ఐ డి.పాఠశాల యందు మోటివేషన్ మరియు ఇన్స్పైర్ గురించి ప్రొఫెసర్ శివ ప్రసాద్ విద్యార్థులకు చక్కగా అవగాహన అయిరితిగా విషధపరిచి చెప్పనైనది ఈ మోటివేషన్ క్లాస్ లో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు కూడా వినడం జరిగిందది. విద్యార్థులలో మార్పు ముఖ్యంగా రావడానికి విద్యార్థులు ఏ విధంగా చదవాలని చదివినది మదిలో ఏ విధంగా ఉండాలనో చెప్పనైనది ఇట్టి మోటివేషన్ మీటింగుకు మండల విద్యాధికారి ఇమ్మానుయేలు మరియు కటికనేని సాయి ప్రసాద్ కటికనేని మదన్ మరియు ఆర్ఐడి ఉపాధ్యాయ బృందము

ఎంఈఓ ఇమ్మానుయేల్ ఎం.పి.పి చుక్కయపల్లి పాఠశాలను ఆకస్మికంగా విజిట్ చేయనైనది అక్కడ ఒకటవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులతో వారు రాసినటువంటి ఇంగ్లీష్ కరోడా కాపీలను పరిశీలించనైనది రాసినటువంటి వాటిని అక్షరాలాను చదివించనైనది విద్యార్థులు రాసినటువంటి వాటిని క్రమముగా చదివిరి ఇలాగే లెక్కలు కూడా నేర్చుకోవాలని ఎంఈఓ సూచించనైనది ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్ మరి విద్యార్థుల ఆధర్ రిజిస్టర్ ను మిడ్డేమీల్ రిజిస్టర్ ను పరిశీలించనైనది లీవ్ పెట్టినటువంటి ఉపాధ్యాయులు యొక్క లీవ్ పత్రాలను చూడనైనది జరగబోయే ఎఫ్. ఎల్ . ఎస్.పరీక్షకు మూడవ తరగతి విద్యార్థులు సిద్ధంగా ఉంచాలని ఆదేశించమైనది మిడ్ డే మిల్లు పరిశీలించి నాణ్యమైన భోజనము విద్యార్థులకు వేడివేడిగా అందించాలని సూచించనైనది.



# 252 జీవోను సవరించాల్సిన అవసరం ఉంది







## జర్నలిజంలో చాలా మార్పులు నెలకొన్నాయి

**కొల్లాపూర్ డిసెంబర్ 29 ప్రజాజ్యోతి**

ప్రజా సమస్యల పైన ఫోకస్ పెట్టాల్సిన అవసరం ఎంతైనా జర్నలిస్టులకు ఉంది అని మహాసభల సందరరేగా మాట్లాడారు35 ఏళ్ల క్రితం ఉన్న జర్నలిజానికి ఇప్పటికీ చాలా మార్పులు వచ్చాయని ప్రస్తుతం ప్రజా సమస్యలపై ద ృష్టి సారించాల్సిన అవసరం ఉందని టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర హడక్ కమిటీ కన్వీనర్ పిల్లి రామచందర్సోమవారం టి డబ్ల్యూ జేఎఫ్ నాగర్ కర్నూల్ జిల్లా మూడవ మహాసభలు కొల్లాపూర్ మండల పరిధిలోని పర్యాటక కేంద్రమైన సోమశిల గ్రామంలో ఘనంగా మహాసభలు నిర్వహించుకున్నారు ఈ మహాసభలకు ముఖ్య అతిథిగా ఈడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర హడక్ కమిటీ కన్వీనర్ పిల్లి రామచందర్రాష్ట్ర ఉపాధ్యక్షులు గుడిగ రఘురాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ క ృష?రాష్ట్ర కార్యదర్శి సలీమామాజీ జిల్లా అధ్యక్షులు రామచంద్రయ్య పాల్గొన్నారు ఈ సందరరేగా వారు మాట్లాడుతూ మీడియా అక్రిడేషన్ ప్రభుత్వం తీసుకొచ్చిన నిబంధన జీవో నెంబర్ 252 వల్ల జర్నలిస్టులకు నష్టం జరుగుతుందన్నారు ముఖ్యంగా చిన్న పత్రికల మనుగోడ కష్టమవుతుందని తెలిపారు 2.5 లక్షల సర్కిలేషన్ న్యూస్ పేపర్లు ఉంటేనే అక్రిడేషన్ నిబంధనలు పెట్టడం సరైనది కాదన్నారు పూర్తిగా వ్యతిరేకిస్తున్నామన్నారు జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం మూడు యూనియన్లు కొనసాగుతున్నాయని అందులో టి డబ్ల్యూ జేఎఫ్ కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు నిరసన కార్యక్రమాలు అక్రిడేషన్ నిబంధనలకు వ్యతిరేకంగా జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద నిరసనలు తెలపాల్సిన బాధ్యత ఉందన్నారు అవసరం వ ృత్తిపరమైన విలువలు జర్నలిజంలో విలువలు కాపాడాలని బెదిరింపులకు లొంగకూడదని తెలిపారు మహిళా జర్నలిస్టులకు తగిన గౌరవం రక్షణ ఉండాలని కోరారు జర్నలిజంలో వచ్చిన విప్లవాత్మక మార్పులు జర్నలిజంల వచ్చిన విప్లవాత్మక మార్పులు ప్రజా సమస్యలపై దృష్టి సారించాలన్నారు జర్నలిజంలో వచ్చిన విప్లవాత్మక మార్పులు ప్రజా సమస్యలపై ఫోకస్ పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు అక్రిడేషన్ కోసం ఉన్న కఠినమైన నిబంధనలు జీవో 242 వంటివి తొలగించాలని దీనిపై పోరాటాల కొనసాగిద్దాం అన్నారు




**నాగర్ కర్నూలు జిల్లా టి డబ్ల్యూ జేఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక**

అధ్యక్షునిగా ఏ పరిపూర?ం కార్యదర్శిగా వెంకటస్వామి కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారుఉపాధ్యక్షులుగా చారకొండ వెంకటేష్, రజిని బాబు మేకల శివ కోశాధికారిగా బాదం పరమేష్ జిల్లా కమిటీ సభ్యులు పరమేష్ గంధం బంగారయ్య మల్లేష్ సురేందర్ తరుణ్ లక్ష్మోజి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా తాటికొండ క ృష? చక్కర రామచందర్ జాతీయ కౌన్సిల్ మెంబర్లుగా సిపి మల్లికార్జున్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నాగర్ కర్నూల్ జిల్లా కమిటీ అధ్యక్షులు ఏ పరిపూర?ం నవ తెలంగాణ జిల్లా స్టాపర్ రిపోర్టర్. కార్యదర్శి పి వెంకటేష్ మెట్రో జిల్లా స్టాపర్ రిపోర్టర్ ఉపాధ్యక్షులు చారకొండ వెంకటేష్ మనం జిల్లా స్టాపర్ రజిని బాబు వెలుగు రిపోర్టర్ కొల్లాపూర్ ఆర్ సి మేకల శివ మన తెలంగాణ పెంట్లవెల్లి మండల రిపోర్టర్ సహాయ కార్యదర్శి బచ్చులకూర కురుమయ్య కొల్లాపూర్ మండల సాక్షి రిపోర్టర్ పెరమల స్వామి నమస్తే తెలంగాణ కొల్లాపూర్ రిపోర్టర్ కారేంగి గోవిందు ప్రజా జ్యోతి కొల్లాపూర్ ఆర్సి రిపోర్టర్ కోశాధికారి బాదం పరమే సత్యవార్త నాగర్ కర్నూల్ జిల్లా రిపోర్టర్ జిల్లా కమిటీ సభ్యులుగా రమేష్ శతవార్త కల్వకుర్తి గంధం బంగారయ్య నవ తెలంగాణ వి మల్లేష్ మెట్రో జల్లాపురం సురేందర్ మనం ఆంధ్రప్రభ పెంట్లవెల్లి మండలం రిపోర్టర్ తరుణ్. లక్ష్మోజి తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు తాటికొండ క ృష? సత్యవార్త చక్కెర రామచంద్రయ్య సత్యవార్త జిల్లా మాజీ అధ్యక్షులు. జాతీయ సభ్యులుగా సిపి మల్లికార్జున్ నేటి సత్యం ఉమ్మడి జిల్లా వివిధ పత్రికల సంస్థలో పనిచేస్తున్న రిపోర్టర్ల అందరినీ ఏకగ్రీవంగా టిడబ్ల్యూజేఎఫ్ సంగం సభ్యులుగా ఎన్నుకున్నారు.

## మధ్యాహ్న భోజనం సరిగా వండడం లేదని విద్యార్థులు ఆందోళన

### -మేము వండేది ఇంతే అని నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నా వంటవారు

### -వంట వారిపై చర్యలు తీసుకోవాలంటున్న విద్యార్థుల తల్లిదండ్రులు

**గద్వాల (ప్రజా జ్యోతి) డిసెంబర్ 29:**

జోగులాంబ గద్వాల జిల్లా పూడూరు గ్రామ జడ్పీ.హెచ్.ఎస్. హైస్కూల్ సోమవారం రోజున మధ్యాహ్నం భోజనం సరిగ వండటం లేదని విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు.ఇట్టి విషయంపై విద్యార్థుల తల్లిదండ్రులు ఎన్నోసార్లు వంట చేసే వాళ్ల కి మధ్యాహ్నం భోజనం సరిగా చేయమని వంటగదిలో పరిశుభ్రత పాటించడం లేదు ఉడికి ఉడకని అన్నము పెడుతున్నారు అని అడిగితే మేము చేసేది ఇట్లనే మాకు సరిగా బిల్లులు రావడం లేదు మీకు ఇష్టమైతే వంట చేయమంటే చేస్తాం లేదంటే దిగిపోతాం ఎవరినైనా కొత్తవారిని పెట్టుకోండి అని నిర్లక్ష్యమైనటువంటి సమాధానం చెపుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపారు."ఈ విషయపై" హెడ్మాస్టర్ రాముడు నీ చరవాణిలో వివరణ కోరగా హెడ్మాస్టర్ మాట్లాడుతూ.. వంటవాలతో నేను అనేకసార్లు మధ్యాహ్నం భోజనము సరిగా చేయండి మీరు సరిగా భోజనం చేయకపోవడంతో పిల్లలు అనారోగ్యాలకు గురవుతున్నారు అని చెప్పిన కూడా నాకు వంటవారు నిర్లక్ష్యమైనటువంటి సమాధానమే చెబుతున్నారు మేము చేసేది ఇంతే సార్ మీకు ఇష్టమైతే పెట్టుకోండి లేకుంటే లేదు అని మీరు కొత్తగా వచ్చి మాకు లేనిపోని రూల్స్ పెడితే మేము చేయము అని మాట్లాడుతున్నారని హెడ్మాస్టర్ తెలిపారు. అంతేకాకుండా ఎం.ఈ.ఓ. కి,డి.ఈ.ఓ.కి స్కూల్ చైర్మన్ కి ఇట్టి విషయం తెలపడం కూడా జరిగిందని తెలిపారు.

## మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ని సన్మానించిన ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి

**కల్వకుర్తి డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి):**

హైదరాబాదులోనీ ఫుడ్ కమిషన్ కార్యాలయంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ నీ సన్మానించిన తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి రెడ్డి,ఈ సందరరేగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆహార భద్రత చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయడంలో రాష్ట్ర ఫుడ్ కమిషన్ కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. పేదలు,అర్హులైన లబ్ధిదారులకు నాణ్యమైన ఆహారం అందేలా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ప్రశంసనీయమని తెలిపారు. ముఖ్యంగా పీడీఎస్ వ్యవస్థను మరింత బలోపేతం చేసి, పారదర్శకత పెంచాల్సిన అవసరం ఉందన్నారు.రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో కమిషన్ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం క ృషి చేయాలని ఆకాంక్షిస్తూ, తాను కూడా అవసరమైన సహకారం అందిస్తానని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు.



## మురహారి దొడ్డిలో నటల నివారణ మందుల పంపిణీ



**డిసెంబర్ 29/(ప్రజా జ్యోతి)**

క ృష? మండల పరిధిలోని మురహారి దొడ్డి గ్రామంలో గొర్రెలు, మేకలకు వచ్చే నటల నివారణకు సంబంధించిన మందులను గొర్రెల కాపరులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని గొర్రెలు, మేకలు కలిపి మొత్తం 2.200 మందులని తాగిపించాము ఈ సందరరేగా గ్రామ నూతన సర్పంచ్ మాట్లాడుతూ, పశుపోషకుల ఆర్థిక భద్రతకు గొర్రెలు మేకలు ఆరోగ్యం ఎంతో కీలకమని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న వెటర్నరీ సేవలను గొర్రెల కాపరులు పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ రమణ సిద్దార్థ, వెటర్నరీ అసిస్టెంట్ లింగప్ప, , గ్రామంలోని గొర్రెల కాపరులు పాల్గొన్నారు. గొర్రెలు మేకలు అవసరమైన నివారణ మందులు వేసి, ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు.గొర్రెల కాపరులు

## నూతన సంవత్సరం ముందస్తు చర్యలు

### మత్తు పదార్థాలపై వన్‌టౌన్ పరిధిలో ప్రత్యేక తనిఖీలు



**మహబూబ్‌నగర్ డిసెంబర్ 29 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

. నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో మత్తు పదార్థాల దుర్వినియోగాన్ని అరికట్టేందుకు మహబూబ్‌నగర్ వన్‌టౌన్ పరిధిలో పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ దరావత్ జానకి ఆదేశాల మేరకు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య ఆధ్వర్యంలో సోమవారం సిబ్బందితో కలిసి ఈ తనిఖీలు చేపట్టారు.పాన్ షాపులు, ప్రధాన కూడళ్ల వద్ద ఉన్న షాపులు, ప్రజలు అధికంగా రాకపోకలు సాగించే ప్రాంతాల్లో మత్తు పదార్థాల నిల్వలు, అక్రమ విక్రయాలపై క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా నార్కోటిక్ డాగ్ 'రుద్ర' సహాయంతో షాపులు, పరిసర ప్రాంతాలను పూర్తిస్థాయిలో చెక్ చేయడం జరిగింది. నూతన సంవత్సరం వేడుకల సమయంలో మత్తు పదార్థాల వినియోగం పెరగకుండా ముందస్తు చర్యల భాగంగా ఈ తనిఖీలు నిర్వహించామని పోలీసులు తెలిపారు. మత్తు పదార్థాల విక్రయం, నిల్వలు, వినియోగానికి పాల్పడితే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఇన్స్పెక్టర్ అప్పయ్య హెచ్చరించారు. ప్రజలు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి శాంతియుతంగా నూతన సంవత్సరం వేడుకలు జరుపుకోవాలని, అనుమానాస్పద కార్యాచరణలు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

